RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

బుధవారం13 మే 2026 quicktodaynews.com

పెంబర్తిలో ఘనంగా
హనుమాన్ జయంతి వేడుకలు

జనగామ, మే 11 (క్విక్ టుడే న్యూస్):

పెంబర్తి శ్రీ ఏకాంబరేశ్వర మహమ్మాయి దేవాలయంలో విశ్వకర్మ కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆలయ పూజారి ముత్తోజు శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో స్వామి వారిని అభిషేకించి శోభాయమానంగా అలంకరించారు,మహిళా భక్త సమాజం ఆధ్వర్యంలో హనమాన్ చాలీసా పారాయణం, భక్తి కీర్తనలతో కొలిచారు,కాలూరి ఆంజనేయచారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు కూరోజు బుచ్చయ్య చారి, అనంతోజు బ్రహ్మచారి, కూరోజు సంపతాచారి,అయిలా కృష్ణమాచారి, మల్యాల జనార్దన్, మక్తాల రాజు,శ్రీపాద ఆంజనేయులు, రంగు నర్సింహా చారి, రుద్రోజు శ్రీనివాసాచారి,అయిలా సోమనర్సింహాచారి, కూరోజు రాజు, అయిలా శ్రీనివాసాచారి,మక్తాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాండ్రలో కనులవిందుగా హనుమాన్ జయంతి

నార్కట్పల్లి, మే12(క్విక్ టుడే న్యూస్):

12-5-2026 మంగళవారం నాడు నార్కట్ పల్లి మండలంమాండ్ర గ్రామంలో శ్రీ హనుమత్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు ఉత్తర పల్లి నరసింహాచార్యులు మరియు ఆంజనేయ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మొదలు గణపతి పూజ పుణ్యాహ వాచకం మూలవిరాట్ విగ్రహానికి సిందూర లేపనం పంచలోహా విగ్రహానికి పంచామృత అభిషేకం నూతన పట్టు వస్త్రాలు ఆంజనేయ స్వామి శతానామాళి పూజ ఆకుపూజ గోత్ర నామాలు అర్చనమహానైవేద్యం ఆరగింపు మహా హారతీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గురిజ వీరాస్వామి డా॥ వనం యాదగిరి పున్న వాసు గుండె దుర్గయ్య మిర్యాల వెంకటేశం మెట్టు రమేష్ వనం శివ జేరిపోతుల రమేష్ దొండ మహేష్ మల్లెబోయిన నర్సింహ్మ కట్టగూర్ రాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారుద

కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు
దశలవారీగా 1275 ఖాళీల భర్తీ
పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యం
అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

అమరావతి, మే12(క్విక్ టుడే న్యూస్):

కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సూచించారు. విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని హోంమంత్రి అనిత సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేయాలని స్పష్టం చేశారు. లైసెన్స్ పొడిగింపులకు ?గర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ?గర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమనాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

నక్కలపల్లి ఐకెపి
సెంటర్లు ధాన్యం తగలబెట్టడంపై విచారణ

నార్కట్పల్లి, మే 12 (క్విక్ టుడే న్యూస్):

నార్కెట్పల్లి మండలంలోని నక్కలపల్లి గ్రామంలో ఐకేపీ సెంటర్ వద్ద కొంతమంది రైతులు ధాన్యమును తగలబెడుతున్నారని ఫిర్యాదుతో ఈరోజు నార్కట్పల్లి ఐకెపి ఎపిఎం మరియు నార్కెట్పల్లి అదనపు గిర్దవార్ నక్కలపల్లి సెంటర్ వెళ్లి అక్కడి కొంతమంది రైతులను పిలిచి విచారించడమైనది. ఈరోజు సుమారు 8 గంటల ప్రాంతంలో సెంటర్కు చేరుకొని గండికోట నాగయ్య / తండ్రి చంద్రయ్య, ఈటపైన సైదులు తండ్రి మల్లయ్య, డెంకాని రాములు తండ్రి నరసయ్య, సింగారపు యాదయ్య తండ్రి రాములు, బట్టు రాములు, బట్టు నాగన్న, బండారు వీరయ్య మరియు కొంతమంది రైతులు ఐకెపి కేంద్రం వద్ద ధాన్యం తీసుకెళ్లడానికి లారీలు సక్రమంగా రావట్లేదని నిరసనగా కొన్ని బస్తాలలో తాలు నింపి సెంటర్ ఆర్ పి రోడ్డు వద్ద తగలబెట్టడం జరిగింది. ఇట్టి విషయమై విచారించడంతో లారీలు సక్రమంగా రావట్లేదని తేలడం జరిగింది. తదుపరి రవాణా రిజిస్టర్ను పరిశీలించగా ఐకెపి సెంటర్ కు చివరి తేదీ 8-5-2026 నాడు రెండు లారీలు వచ్చినట్లు10-5-2026 నాడు రెండు లారీలు వచ్చినట్లు రికార్డులు నమోదయి ఉన్నదని వాటిలో8-5-2026 నాడు వచ్చిన ఒక లారీ మాత్రమే దిగుమతి చేస్తున్నారని మిగతా లారీలు దిగుమతి కాలేదని ఈ సంఘటన జరిగే క్రమంలో సెంటర్ వద్ద ఇన్చార్జిలు ఎవరూ లేరని ఇట్టి ప్రదేశమున రైతులు యొక్క స్టేట్మెంటు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు

సీలింగ్ భూమిని కాపాడండి
సీలింగ్ భూమిని కాపాడండి అక్రమ నిర్మాణం తొలగించకపోవడం వెనుక మతలబు ఏంటి? ఎం సిపిఐ యు నాయకులు

ముడి మార్టిన్

మేడిపల్లి, మే12 (క్విక్ టుడే న్యూస్):

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి మండలం పర్వతాపూర్ సర్వే నెంబర్ 10 శ్రీనివాస హిల్స్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ పక్కన సీలింగ్ భూమిని కాపాడాలని రెవెన్యూ అధికారులను స్థానికులు కోరుతున్నారు. అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని పరిశీలించి అక్రమ నిర్మాణం పై చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఇటీవల మేడిపల్లి మండలం తహసిల్దార్ కు ఎం సి పి ఐ యు నాయకులు ముడి మార్టిన్ ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన పలు విమర్శలు చేస్తున్నారు. సీలింగ్ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణంపై పలువురు స్థానిక నాయకులు సామాజిక కార్యకర్తలు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా రెవెన్యూ అధికారులు తాత్సారం చేయడం పట్ల నిర్మాణదారుడు యథేచ్ఛగా నిర్మాణం చేయడం పట్ల పలు అనుమానాలకు తవిస్తున్నాయని అన్నారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ అండదండలతోనే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో భవిష్యత్తులో ప్రభుత్వ భూములు కనుమరుగయ్యే అవకాశం ఉందని అన్నారు. పర్వతాపూర్ శ్రీనివాస్ హిల్స్ కాలనీ లోని సర్వేనెంబర్ 10 సీలింగ్ భూమిలోని అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షాన ఆర్డీవోకు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు సంచలన తీర్పు
కులం పేరుతో దూషించినందుకు పదకొండేళ్లు జైలు శిక్ష

నల్గొండ మే 12 (క్విక్ టుడే న్యూస్)

తప్పు చేస్తే కాలం వెంటాడు తుందనడానికి నల్లగొండ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు వెలువరిం చిన తీర్పు నిదర్శనంగా ని లుస్తుంది. చట్టం శిక్షిస్తుందని ని రూపి స్తూ పదమూడేళ్ల క్రితం నాటి ఒక అమానుష ఘటన పై నల్లగొండ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక సెషన్స్ మంగళవారం కోర్టు సం చ లన తీర్పునిచ్చింది. ప్రేమ పేరుతో వంచించి, కులం పే రుతో దూషించిన నిందితులకు కోర్టు కఠిన కారాగార శిక్షల ను ఖరారు చేసింది.కోర్టు తీర్పు అనుగుణంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చం ద్ర పవార్ వెల్లడించిన పూర్వపరాలు ఇలా ఉన్నాయి. 2013 లో చందంపేట మం డలం గన్నెర్లపల్లికి చెందిన నక్క పర్వతాలు, డిండి మండలానికి చెం దిన ఓ యువతిని పెళ్లి చేసు కుంటానని నమ్మించి మోసం చేశాడు. తీరా బాధితురాలు పెళ్లి ప్రస్తావన తెచ్చేసరికి, పర్వతాలు మరియు అతని అత్త నీలం సత్తమ్మ కలిసి ఆ మె కులాన్ని కించపరుస్తూ, తీవ్రంగా దూషించి పెళ్లికి నిరాకరించారు.సుదీర్ఘ విచారణ అనంతరం కోర్టు నిందితులకు భారీ శిక్షల ను విధించింది. నిందితుడు ఏ1 నక్క పర్వతాలుకు వేర్వేరు సెక్షన్ల కింద కలిపి మొత్తం 11 ఏళ్ల జైలు శిక్షతో పాటు మరి యు రూ.5వేలు జరిమానా విధించబడింది. అదే సమయం లో నిందితురాలు ఏ2 నీలం సత్తమ్మకు 5 ఏళ్ల కఠిన కారా గార శిక్షతో పాటు రూ.3వేలు జరిమానా విధించారు. జరి మానా చెల్లించని పక్షంలో అదనంగా మరో రెండు నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.అయితే కోర్టు ఆదేశాల ప్రకారం ఈ శిక్షలన్నీ ఏకకాలంలో అమలు కానున్నాయి.ఇదిలా ఉండగా బాధితురాలికి న్యా యం చేకూర్చడంలో కీలక పాత్ర పోషించిన స్పెష ల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ డి. నర సింహతో పాటు దర్యాప్తులో అప్పటి డిండి ఎస్సై ఎం. రా మాంజనేయులు, మాజీ దేవరకొండ ఎ స్ డిపిఓ కె. మనోహ ర్, హెడ్ కానిస్టేబుల్ కె. కృష్ణన్, కాని స్టేబుల్ పి.లింగయ్య బా ధితు లకు భరోసా ఇచ్చేలా, నేరస్తుల్లో వణుకు పుట్టించేలా ఈతీర్పు ఉంది.సాక్ష్యాధారాలను పకడ్బందీగా సమర్పించిన ప్రతి అధికారి కి ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందన లు తెలిపారు. ప్రస్తు తం డిండి పోలీస్ స్టేషన్ బాధ్యతలను ఎస్ హెచ్ ఓ బాల కృష్ణ, సిఐ కె. బీసన్న మరియు దేవ రకొండ ఎస్ డి పీ ఓ ఎం.వి. శ్రీనివాస్ ప ర్యవేక్షిస్తున్న వారికి కూడా అభినందనలు తెలిపారు. కాగా కాలం గడిచినా న్యాయం గెలుస్తుందని, బలహీన వర్గాలపై వేధింపులకు పాల్ప డితే శిక్ష తప్పదని ఈ తీర్పు మరో సారి స్పష్టం చేసిందని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి
మండలాల అభివృద్ధికి సహకరించాలి
కలెక్టర్ ను కోరిన ఝాన్సీ రెడ్డి

తొర్రూరు మే 12(క్విక్ టుడే న్యూస్)

వరి, మొక్కజొన్నల కొనుగోలు వేగవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను తొర్రూరు, పెద్ద వంగర మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఝాన్సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి,శాలువాతో సత్కరించారు.తొర్రూరు, పెద్ద వంగర మండలాల్లో ధాన్యం కొనుగోళ్లలో తలెత్తుతున్న సమస్యలను ఝాన్సీ రెడ్డి కలెక్టర్ కు వివరించారు.లారీలు వచ్చేలా, గన్ని సంచుల కొరత తీర్చేలా చూడాలని కోరారు. పంట కొనుగోలు అనంతరం రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.కొనుగోలు ప్రక్రియ, పారదర్శకంగా వేగవంతంగా జరగాలని తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు వేగవంతం చేశామని, చివరి గింజ వరకు ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, దానికి ప్రజలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని, వాటిని విజయవంతంగా ప్రజలకు చేరవేయడంలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజలు అధికారులు సమన్వయంతో పనిచేయడం ద్వారా జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అడుగులు వేద్దామన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, చెవిటి సుధాకర్, రవీంద్ర చారి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజా కల్పన, రాజేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, హరికృష్ణ, గిరిధర్, ఎర్రం రాజు రైతులు పాల్గొన్నారు.